




రాజ్యలక్ష్మి అవతారంలో..

శంషాబాద్ రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మండలంలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అక్కడ దుర్గమాత అమ్మవారు రాజ్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అష్టోత్తర నామార్చన, కుంకుమ అర్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు.

ఆశలు.. అడియాసలు

రిజర్వేషన్ల తారుమారుతో మారిన జాతకాలు 6

- అంతర్మథనంలో రాజకీయ నాయకులు
- పండగ వేళ మనసంతా కకావికలం
- గత ఏడాదిగా విచ్చలవిడిగా డబ్బు ఖర్చు
- పల్లెల్లో పట్టుకోసం అనుచరులు, వారసులను రంగంలో దింపేయత్నాలు



పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. రిజర్వేషన్ల కేటాయింపు కూడా పూర్తయ్యింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు కొందరికి అనుకూలంగా రాగా, మరికొందరికి నిరాశను మిగిల్చింది. చాలామంది రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో కంగుతిన్నారు. ఎన్నికల బరిలో నిలవాలనుకున్న వారు కొందరు గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు వచ్చిలవిడిగా ఖర్చు పెట్టారు. తీరా రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో పలువురు ఆశావహులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. అయితే వీరంతా తమ కుటుంబ సభ్యులను, అనుచరులను రంగంలో దింపేయత్నం చేస్తున్నారు. ఇక రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చినవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమయ్యే డబ్బును సిద్ధం చేసుకుంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

తల్లి దీవెనలు అందరిపై ఉండాలి



అమ్మవారి పల్లకీని మోస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్ రూరల్, అక్టోబరు1 (ఆంధ్రజ్యోతి): భవానీ మాత తల్లి దీవెనలు ప్రతీఒక్కరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ల భవానీ మాత ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన తర్వాత పల్లకీ సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, గణేష్, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోగా లలితాదేవి బాధ్యతలు 6

ఆశలు.. అడియాసలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించిన ఎంతో మంది ఆశావహుల ఆశలు ఆవిరయ్యాయి. తమకు అనుకూలంగా రిజర్వేషన్లు ఖరారవుతాయని కలలు గన్న వారికి నిరాశే ఎదురైంది. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. కొందరు ఆశావహులు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని ఆశించి గ్రామాల్లో ఉత్సవాలు, వేడుకలు, తదితర కార్యక్రమాలకు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తూ వచ్చారు. గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా తమ పెద్దరికానికి తగ్గకుండా విరాళాలు ఇచ్చి పరపతి పెంచుకునే యత్నాలు చేశారు. పలు గ్రామాల్లో ఇప్పటికే నేతలు ఆయా కార్యక్రమాలకు రూ.లక్షల్లో డబ్బు ఖర్చు పెట్టారు. ఇపుడు చాలావరకు రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో వారంతా కంగుతిన్నారు. ఊహించని విధంగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో మనోవేదనకు గురవుతున్నారు. అనేక చోట్ల ఆశావహుల్లో కొందరు తమకే అనుకూలంగా రిజర్వేషన్లు వస్తాయనే ధీమాతో గత ఏడాది కాలంగా విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టారు. స్థానికంగా పట్టుకోసం కొన్ని గ్రామాల్లో నేతలు పండుగలకు, పబ్బాలకు మంచినీళ్ల ప్రాయంగా డబ్బులు ఖర్చుచేశారు. పలు గ్రామాల్లో ఆశావహులు ఇప్పటికే రూ. లక్షల్లో డబ్బులు వెదజల్లి కేడర్‌ను బలోపేతం చేసుకున్నారు. బోనాలు, వినాయక చవితి, శరన్నవరాత్రోత్సవాలు, ఇతర పండుగలు, ఉత్సవాల నిర్వహణకు భారీగా విరాళాలు ఇచ్చారు. అంతేకాకుండా అన్నదానాలు, ఇతర ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు, విందు, వినోదాలకు సైతం ఖర్చు చేస్తూ వచ్చారు. ఎన్నికల బరిలో నిలవాలన్న ఆకాంక్ష వారిని ఎంత ఖర్చుకైనా వెనకాడకుండా చేసింది. తీరా రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో పలువురు ఆశావహులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. ఇపుడు వీరి పరిస్థితి అయోమయంగా మారింది. ముఖ్యంగా జెడ్పీ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో ఈ పదవిపై ఆశలు పెంచుకున్న ఇతర వర్గాలకు చెందిన వారి ఆశలన్నీ అడియాసలయ్యాయి. రంగారెడ్డి జెడ్పీ ఈసారి తమకే రిజర్వు అవుతుందని ఆశపడ్డ జనరల్, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఆశావహులకు ఈసారి రిజర్వేషన్లు కంగుతినేలా చేశాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన వారితో పాటు బరిలో ఉన్నట్లు ప్రచారం చేసుకున్న వారు కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ పదవులకు పోటీ చేయాలని ఆశించిన పలువురు ఈసారి తీవ్ర నిరాశ ఎదురైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని గత ఏడాది కాలంగా ఆశల పల్లకిలో ఊరేగిన ఆశావహులకు వారి మండలాలు, గ్రామాల రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. అలాగే మండల పరిషత్ అధ్యక్ష స్థానాల రిజర్వేషన్లు కూడా పలువురికి నిరాశ నిస్పృహలకు గురిచేసింది. ఆయా మండలాల్లో ఎంపీపీ పదవులకు పోటీ పడాలనుకున్న ప్రధాన పార్టీల నేతలు పలువురు రిజర్వేషన్లు కలిసి రాక దిగాలు పడుతున్నారు. మరో వైపు రిజర్వేషన్లు కలిసి వచ్చిన వారు ఇప్పటి నుంచే ఎన్నికల బరిలో దిగేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అందరి మద్దతు పొందడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

పల్లెల్లో పట్టుజారి పోకుండా...

రిజర్వేషన్లు కలిసిరాకపోయినా స్థానికంగా పట్టుకోల్పోకుండా ఉండేందుకు కొందరు రాజకీయ నేతలు తమ కుటుంబ సభ్యులను, అనుచరులను రంగంలో దింపే యత్నం చేస్తున్నారు. దీంతో అనేక చోట్ల అనూహ్యంగా కొత్త పేర్లు బయటకు వస్తున్నాయి. ఆశావహుల్లో కొందరు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమయ్యే ఖర్చులను ముందే సిద్ధం చేసుకుంటున్నారు. డబ్బులు అందుబాటులో లేని వారు తమ భూములు, ప్లాట్లను విక్రయించేందుకు కూడా సిద్ధమైనట్లు తెలిసింది.

పత్తాలేని అధికారులు

భూసేకరణ కార్యాలయం వద్ద రైతుల పడిగాపులు



నాంపల్లి అథారిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఫార్మాసిటీ రైతులు

ఆదిభట్ల/యాచారం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ భూసేకరణ రైతులకు అథారిటీ కార్యాలయానికి రావాలని అధికారుల నుంచి నోటీసులు వచ్చాయి. దీంతో నాంపల్లిలోని అథారిటీ కార్యాలయానికి రంగారెడ్డి జిల్లా నానక్‌నగర్, కుర్మిద్ద, తాడిపర్తి, మేడిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 100 మంది రైతులు బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లి కార్యాలయానికి వెళ్లారు. కాగా అథారిటీ కార్యాలయంలో సంబంధించిన అధికారులు, విచారణ జడ్జ్ లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ కోదండరాం అథారిటీ కార్యాలయానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ఫార్మాసిటీలో జరుగుతున్న విషయాల గురించి వారు వివరించారు. గత 6 నెలలుగా ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ రైతులను అరెస్టులు, బెదిరింపులకు దిగుతూ చట్ట వ్యతిరేకంగా ఫెన్సింగ్ పనులు చేస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్‌లో రైతుల పేర్లను నమోదు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కోదండరాం మాట్లాడుతూ ఫార్మాసిటీ రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

దసరా సందడి

దసరా పండగను జరుపుకోవడానికి జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రజలంతా పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్నారు. బుధవారం కూడా బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయాయి. బస్సులు కిక్కిరిసిపోయాయి. ఇక కొనుగోలు దారులతో దుకాణాలు కిటకిటలాడాయి. గురువారం ఒకేరోజు దసరా, గాంధీ జయంతి రావడంతో బుధవారం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రయాణికుల రాకపోకలతో ఆమనగల్లులోని హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసి పోయింది. బుధవారం కొన్ని ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మ ఆడారు.
ఆమనగల్లు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి)



ఆమనగల్లు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



షాద్‌నగర్ అర్బన్ : ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురంలో..

డీఎంహెచ్‌వోగా లలితాదేవి బాధ్యతలు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా కె.లలితాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంతకు ముందు హన్మకొండ జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ బృందం ప్రోగ్రాం అధికారిగా పనిచేసిన లలితాదేవి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో వైద్య సిబ్బందితో ఆమె సమావేశమయ్యారు. విధుల్లో అలసత్వ వహించొద్దని ఆదేశించారు. పీహెచ్‌సీలకు వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.



కలెక్టర్ నారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న లలితాదేవి

దసరాను శాంతియుతంగా జరుపుకోవాలి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విజయానికి సూచిక అయిన విజయదశమి పండుగను ప్రజలంతా శాంతియుతంగా, స్నేహభావంతో ఆనందంగా జరుపుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు నారాయణరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత కరుణ కటాక్షాలతో ప్రతీ ఒక్కరికి మంచి జరగాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దసరా నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

చేవెళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): చేవెళ్లలోని ప్రఖ్యాత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దసరా బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి స్వామివారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతోంది. కార్యక్రమంలో ధర్మకర్త డి.వామనాచార్యులు, అర్చకులు అనంతం, వాసు, శ్రీపాద్, కన్నా, వైభవ్, సృజన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



స్వామివారి ఊరేగింపులో భక్తులు





దేశాభివృద్ధే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం

కందుకూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని అఖిల భారతీయ సహ సంఘటన్ కార్యదర్శి బాలకృష్ణ, సంఘ సేవకుడు ఎడ్ల బాల్‌రాజ్‌లు అన్నారు. బుధవారం రాత్రి కొత్తగూడలో ఆర్ఎస్ఎస్ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా విజయదశమి వేడుకలకు హాజరై మాట్లాడారు. ఆర్ ఎస్ఎస్ సమాజానికి దిశ నిర్ధేశం చేస్తూ పంచ పరివర్తన్ పేరుతో పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్య లో స్వయం సేవకులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

















సంస్కృతిని పరిరక్షించాలి

ఆమనగల్లు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపూర్ తండాలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించి రూ.5లక్షలు విరాళం ప్రకటించి మొదటి విడతగా రూ.2.50 లక్షల చెక్కు నిర్వాహకులకు అందజేశారు.

శమీపూజకు తరలిరండి

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): విజయదశమిని పురస్కరించుకుని గురువారం సాయంత్రం షాద్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే శమీపూజకు షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ ప్రజలు తరలి రావాలని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర ప్రముఖ్ బండారి రమేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సాయంత్రం నాలుగు గంటలకు శివమారుతి అయ్యప్ప గీతామందిరంలో పూజ అనంతరం ఊరేగింపుగా వేంకటేశ్వరాలయానికి వెళ్తామని తెలిపారు. ఫరూఖ్‌నగర్ గ్రామస్తులు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా రావాలని కోరారు. అందరం కలిసి సంప్రదాయ బద్ధంగా శమీపూజ నిర్వహిదామన్నారు. పూజకు ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు హాజరవుతారని ఈ సందర్భంగా రమేష్ తెలిపారు.


ఆంధ్రజ్యోతికి
23వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రంగారెడ్డి జిల్లా ప్రజలకు, బీ.జే.పీ నాయకులకు,
కార్యకర్తలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు
శ్రీ పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్
రంగారెడ్డి జిల్లా BJP అధ్యక్షులు


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని విద్యార్థులకు,
తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు.
Dr. T. VIJENDER REDDY
Chairman
VARDHAMAN COLLEGE OF ENGINEERING
(AUTONOMOUS)
Affiliated to JNTUH, Approved by AICTE, Accredited by NAAC with A++ Grade,
UGC "College with Potential for Excellence" and ISO 9001:2015 Certified
VARDHAMAN COLLEGE OF ENGINEERING
VARDHAMAN
ESTD. 1999
EAMCET Code :VMEG
Kacharam (V), Shamshabad (Mdl), Ranga Reddy Dist - 501218
www.vardhaman.org



కాంగ్రెస్ బాకీ కార్డులను చూపుతున్న సబితారెడ్డి, నాయకులు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిద్దాం

చేవెళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించి ఓటు ద్వారా బుద్ధిచెప్పడం ఖాయమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. బుధవారం ముడిమ్యాల్‌లో గల జీకేఆర్ ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. హాజరైన సబితారెడ్డి మాట్లాడుతూ.. ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా కష్టాలు వచ్చాయని, మహిళా రైతులను లైన్లలో నిల్చోబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాకే దక్కిందని విమర్శించారు. మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వలేదన్నారు. రైతులందరికీ రుణ మాఫీ చేయాలేదన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ కైవశం చేసుకోవడం ఖాయమన్నారు. పట్లోళ్ల కుటుంబానికి రాజకీయంగా బిక్షపెట్టిన చేవెళ్ల నియోజకవర్గాన్ని ఇంద్రారెడ్డి కుటుంబం మార్చిపోదన్నారు. త్వరలోనే అధినేత కేసీఆర్‌తో మాట్లాడి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జిని నిర్ణయిస్తామని తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, నాయకులు డి.ఆంజనేయులు, ప్రభాకర్, శివప్రసాద్, హన్మంతరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాధవరెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ

బీఆర్ఎస్ సీనియర్ నాయుడు నవపేట్ మాధవరెడ్డి తల్లి ఇటీవల మరణించారు. సబితారెడ్డి మల్కాపూర్‌లోని మాధవరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

షాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో ఆయన నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, ఓట్ల కోసం వస్తే వారిని నిలదీయాలన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, కోఆప్షన్ మాజీ సభ్యుడు చాంద్‌పాషా, సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రాజస్థానీయుల సామాజిక సేవలు భేష్

షాద్‌నగర్ అర్బన్/చేవెళ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సమాజ శ్రేయస్సు కోసం రాజస్థానీయులు చేస్తున్న సేవలు అభినందనీయమని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. దసరా పురష్కరించుకొని షాద్‌నగర్ రాజస్థానీ సమాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ ఆఫీసులో బుధవారం కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏసీపీ హాజరై 185మందికి దుస్తులను అందించారు. రాజస్థానీ సమాజ్ ఏటా దుర్గామాతను నెలకొల్పి పూజలు చేస్తూ, పేదల కోసం సేవాకార్యాక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. సీఐ విజయ్‌కుమార్, సమాజ్ నాయకులు కైలాస్‌చౌదరి, రాధేశ్యామ్‌గోర్, కమల్ కిషోర్‌శర్మ, రమేషచంద్రఅగర్వాల్, సంఘన్‌చంద్, భవానీలాల్, పాల్గొన్నారు.

చేవెళ్లలో కార్మికులకు దుస్తుల పంపిణీ

దసరా సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కమిషనర్ వెంకటేశం దుస్తులు పంపిణీ చేశారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి పంపిణీ చేశారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్‌కు విజయ సోపానం

ఆమనగల్లు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయ సోపానమని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఎగిరిశెట్టి సత్యం అన్నారు. రాష్ట్రంలో ఎన్నిక ఏదైన కాంగ్రెస్‌దే విజయమన్నారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి ప్రజలకు మరింత చేరువైందన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయి అధికారానికి దూరమైన బీఆర్ఎస్ నాయకులు ఉనికి కోసం ప్రభుత్వంపై విష ప్రచారాలు సాగిస్తూ ప్రగతి నిరోధకంగా మారారని మండిపడ్డారు. అభ్యర్థులు ఎవరైనా ఆమనగల్లు మండలంలో కాంగ్రెస్‌దే విజయమని ఉద్ఘాటించారు. శ్రీను, రాములు, అర్జున్‌రావు, వెంకటయ్య, తదితరులున్నారు.

కవితను కలిసిన నాయకులు

కందుకూరు, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బుధవారం సీనియర్ నాయకులు కప్పాటి పాండురంగారెడ్డి, అందుగుల సత్యానారాయణలు కలిశారు. దసరాను పురస్కరించుకొని నగరంలోని కవిత నివాసానికి పలువురు నాయకులతో కలిసి వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కవితను కలిసిన వారిలో నాయకులు కె.శ్రీనివాస్, ఉండెల బాబురావు, ఎస్.గణేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఎదురెదురుగా రెండు బైకులు ఢీ..

- ముగ్గురు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు
- అతివేగమే ప్రమాదానికి కారణం

పహాడిషరీఫ్ అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు మృత్యువాత పడగా.. మరో యువకుడు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పహాడిషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కథనం మేరకు.. హర్షగూడకు చెందిన ముగ్గురు యువకులు ఇస్లావత్ మోహన్(20), కేతావత్ సిద్ధూ(17), సింహాద్రిలు బైక్‌పై తుక్కుగూడ సర్వీస్ రోడ్‌లో హర్షగూడ వైపునకు వెళుతున్నారు. అదే సమయంలో షాద్‌నగర్ బాలానగర్‌కు చెందిన కొండా అరుణ్(24) మరో బైక్‌పై అదే సర్వీస్ రోడ్‌లో ఎదురుగా రావడంతో రెండు బైకులు ఒకదానికొకటి ఢీకొన్నాయి. తీవ్రగాయాలతో మోహన్, సిద్ధూ, అరుణ్‌లు అక్కడికక్కడే చనిపోయారు. మరో యువకుడు సింహాద్రికి తీవ్ర గాయాలయ్యాయి. బైకులు ధ్వంసమయ్యాయి. స్థానికులు పహాడిషరీఫ్ పోలీసులకు సమాచారమందించారు. ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాలను ఉస్మానియాకు తరలించారు. గాయపడిన యువకుడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు చెప్పారు. కాగా, రోడ్డు ప్రమాదంలో హర్షగూడకు చెందిన ఇస్లావత్ మోహన్(20), కేతావత్ సిద్ధూలు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

షాద్‌నగర్ రూరల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ రైల్వే స్టేషన్ పరిధిలోని సోలీపూర్ శివారులో గుర్తు తెలియని రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు. సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మంగళవారం రాత్రి రైలుకింద పడి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి శరీరంపై గ్రే కలర్ నైట్ పాయింట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. నల్లటి గడ్డం, వెంట్రుకలు కలిగి ఉన్నాడని వివరించారు. మృతదేహం మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సెల్: 98480-90426ను సంప్రదించాలని కోరారు.

మదర్ డెయిరీ రైతులకు దసరా బోనస్

ఆదిభట్ల/యాచారం, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కుర్మిద్ద మదర్ డెయిరీ పాడి రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ బందె మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుర్మిద్ద పాడి రైతులకు దసరా బోనస్‌గా 90 మందికి రూ.2 లక్షల 80 వేలు అందజేశారు. మదర్ డెయిరీకి ఏడాదికాలంగా పాల సరఫరా చేస్తున్న పాడి రైతులకు ఒక నెల పాల ధరకు అదనంగా లీటర్ రూ.5 బోనస్ చెల్లించామని తెలిపారు. అత్యధికంగా గొట్టె అంజయ్య రూ.20,785 అందుకున్నాడు.





